Ee-nadu, 20.01.23

శుక్రవారం జనవరి 20, 2023

# అలరించిన దక్షిణ భారత కవి సమ్మేళనం




మాట్లాడుతున్న కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీనివాసరావు. చిత్రంలో మణికందన్, శివారెడ్డి, మామిడి హరికృష్ణ, కానేష్ పునూర్, అర్చన పాటిల్

రవీంద్రభారతి, న్యూస్‌టుడే: దక్షిణ భారత కవులు ఒకే వేదిక పైకొచ్చారు. తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం, తమిళం, ఉర్దూ, కొలామి, గోండి భాషల్లో కవితలు వినిపించి ఆయా ప్రాంతాల సంస్కృతి, జీవన, సామాజిక పరిస్థితులను కళ్లకుకట్టారు. కేంద్ర సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో గురువారం రవీంద్ర భారతిలో 'దక్షిణ భారత కవి సమ్మేళనం' నిర్వహించారు. కేంద్ర సాహిత్య అకాడమిలో తెలుగుభాష కన్వీనర్, కవి కె.శివారెడ్డి మాట్లాడుతూ.. సమాజం, రాజకీయాలు, జీవితంలో ఇబ్బందులున్నప్పుడు కవిత్వం స్పందిస్తుందన్నారు. సాహిత్య అకాడమి కార్యదర్శి కె.శ్రీనివాసరావు స్వాగతం పలుకుతూ.. ఔత్సాహికులకు ఈ కార్యక్రమం సదావకాశమన్నారు. తెలంగాణ సాహిత్యఅకాడమి మాజీ అధ్యక్షులు, కవి నందిని సిధారెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి సమ్మేళనాలతో విభిన్న సాహిత్యాలు తెలుసుకునే అవకాశముంటుందన్నారు. డా. మామిడి హరికృష్ణ(తెలుగు), మణికందన్(తమిళం), కానేష్ పునూర్(మలయాళం) ప్రారంభ కవితలు చదివారు. ప్రేమ, ప్రకృతి పేరిట జరిగిన కవిత్వ పఠనంలో ప్రభావర్మ చిదానంద సాలి(కన్నడం), ప్రియాకిష్టన్(తమిళం), శోభాభట్(తెలుగు), 'నమ్మకం, ఆశ' అంశంపై కొట్నాక్ సాయి కుమార్(గోండి), అనురాధ పాండే(హిందీ), నందిని హెద్దుర్గ(కన్నడం), అత్రం మోతీరాం(కొలామి), ప్రమీలాదేవి(మలయాళం), ముబీన్ సాధిక(తమిళం), ఆశా రాజు(తెలుగు), అబ్దుల్ నయీం(ఉర్దూ)లో కవితలు వినిపించారు. కవి అర్చన పాటిల్ (కర్ణాటక), సాహిత్య అకాడమి ప్రతినిధి ఎస్.రాజమోహన్ పాల్గొన్నారు.